



# విభారే
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY





PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 31-01-2024 సంపుటి : 06 సంచిక : 142 పేజీలు : 8 వెల : రూ 3-00




## ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం
## ఫిబ్రవరి1న ఆర్థికమంత్రి ఓటాన్ అకౌంట్ బడ్జెట్

న్యూఢిల్లీ,జనవరి30 :పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కొత్త భవనంలో నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం11గంటలకురాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో చివరి బడ్జెట్ సమావేశం మొదలవుతుంది. ఉభయ సభలను ఉద్దేశించి ముర్ము ప్రసంగిస్తారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ గురువారంనాడు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను లోక్ సభలో ప్రవేశ పెడతారు.ఏప్రిల్-మే నెలలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఓట్ ఆన్అకౌంట్బడ్జెట్‌నుప్రతిపాదిస్తారు.ఎన్నికల నేపథ్యంలో విధాన పర ప్రకటనలు ఏమి ఉండకపోవచ్చు. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కు పార్లమెంట్ఆమోదంతెలిపితేఏప్రిల్-జులైకి కావాల్సిన నిధులను ప్రో రేటా ప్రాతిపదికన భారత సంఘటిత నిధి నుంచి తీసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. సార్వత్రిక ఎన్నికల తర్వాతకొత్త ప్రభుత్వం2024-25 ఏడాదికి జూన్‌లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెడతారు.ఈక్రమంలో కొత్త పథకాలు లేదా విధానాలు ప్రకటించే అవకాశం ఉండకపోవచ్చు. ఆర్థికమంత్రిగా వర సగా ఆరోసారి నిర్మలా సీతారామన్ బడ్జెట్ సమర్పిస్తున్నారు. ఐదు సార్లు పూర్తిస్థాయి బడ్జెట్ సమర్పించారు. ఈ సారి ఓటాన్ అకౌంట్ బ్జడెట్ ప్రతిపాదిస్తారు.వరసగాఆరోసారి బ్జడెట్ సమర్పిం చిన మహిళ నేతగా నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించారు. మాజీ ప్రధానమంత్రి మొరార్జీ దేశాయ్అత్యధికంగా పది సార్లు బ్జడెట్ప్రవేశపెట్టారు. ఆ తర్వాత స్థానంలో నిర్మలా సీతారా మన్ నిలుస్తారు.అరుణ్‌జైట్లీ,పి చిదం బరం, యశ్వంత్ సిన్హా, మన్మో హన్ సింగ్ ఐదు సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు.మాజీ ప్రధాన మం త్రి ఇందిరా గాంధీ బ్జడెట్ ప్రవేశపె ట్టారు. ఇందిరా తర్వా త బడ్జెట్ ప్రతిపాదించిన మహి ళా నేతగా నిర్మలా సీతారామన్ నిలిచారు. 2014లో కేంద్రం లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీ రింది. అరుణ్ జైట్లీ కేంద్ర ఆర్థిక మంత్రిగపనిచేశారు. 2016-2017,2017-20 18,2018-2019 ఐద ుసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టారు.జైట్లీ అనా రోగ్యానికిగురికావడంతో 20 19-2020మధ్యం తర బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం పీయూష్ గోయల్‌కు వచ్చింది .2019 లోమోదీ ప్రభు త్వం మరోసారి అధికార ంలోకి వచ్చింది.

జైట్లీ సూచనలతో నిర్మలా సీతారామన్‌కు ప్రధాని మోదీ ఆర్థిక శాఖ బాధ్యతలను ఇచ్చినట్టు తెలుస్తోంది. అలా వరసగాబడ్జెట్ ప్రవేశ పెట్టే అవకాశం వచ్చింది. రెండో అత్యధిక బడ్జెట్ ప్రవేశపెట్టిన నేతగా రికార్డు సృష్టించారు. తన బ్జడెట్‌లో సంస్కరణలకే నిర్మలా సీతారామన్ ప్రాధాన్యం ఇచ్చారు. సూట్ కేసులా కాకుండా రాజముద్ర ఉన్న ఎరుపు రంగు వస్త్రంలో బడ్జెట్ ప్రతులను తీసుకొచ్చే సంప్రదాయానికి నిర్మలా సీతారామన్ శ్రీకారం చుట్టారు.ఓట్ ఆన్ అకౌంట్ బ్జడెట్‌లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధిని 50 శాతం పెంచే అవకాశం ఉంది. కిసాన్ సన్మాన్ పథకం ద్వారా భూమి ఉన్న రైతులకు ఏడాదికి రూ.6 వేల పంట సాయాని మూడు విడతలుగా అందిస్తున్నారు. ఇప్పుడు దానిని రూ.9 వేలకు పెంచే అవకాశం ఉంది. దీంతో ప్రభుత్వంపై రూ.12 వేల కోట్ల భారం పడనుంది. ప్రస్తుత సమావేశాల్లో 19 బిల్లులు ఆమోదించే అవకాశం ఉంది.

## జాతిపితకు జగన్ ఘన నివాళి



అమరావతి,జనవరి30: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సీఎం క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సీఎం వైఎస్ జగన్‌నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, ఐటీ శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్, వైఎస్ఆర్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వి. విజయసాయి రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కోఆర్డినేటర్ వైవీ. సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# సీట్ల సర్దుబాటు

## ఉమ్మడి ప్రచారంపైనా నేతల దృష్టి
## జనసేన, టిడిపిల మధ్య కొలిక్కిరానున్న సర్దుబాటు



అమరావతి,జనవరి30 : జనసేన, టిడిపిల మధ్య సీట్ల సర్దుబాటు త్వరలోనే సర్దుబాటు కానుందని తెలుస్తోంది. అలాగే రెండు పార్టీలఅధినేతలు ఉమ్మడి ప్రచారానికి సిద్ధమవుతు న్నట్లుగాతెలుస్తోంది.వచ్చే నెల 4 నుంచి మిగిలిపోయిన పార్లమెంట్ నియోజకవర్గాల్లో రాకదలిరాసభలు పెట్టనున్నారు. ఫిబ్రవరి 4నఅనకాపల్లి నుంచి పవన్ కల్యాణ్ పర్యటనలు ప్రారంభించే అవకాశంఉంది.ఉమ్మడిగారాష్ట్రస్థాయిసభల్ని నిర్వహించాలని పవన్, చంద్రబాబు భావిస్తున్నారు. వీటిపైన ఫిబ్రవరి మొదటి వారంలో స్పష్టత వచ్చే అవకాశంఉంది. ఈ క్రమంలో ఏపీలో టీడీపీ, జనసేన మధ్య సీట్ల సర్దుబాటు త్వరలో చివరిదశకు చేరుకునే అవకాశం కనిపిస్తోంది.ఇప్పటికే రెండు పార్టీలమధ్య పలుమా ర్లు చర్చ లుజరిగాయి.చంద్ర బాబు, పవన్ కూడా రెండు సార్లు సమా వేశంఅయ్యారు.ఎవరుఎ న్ని సీట్లలోపోటీ చేయాలి..అం శం పై ఇప్పటికే ప్రాథ మికంగా వారు ఓ అవగాహ నకు వచ్చిన ట్లగా తెలుస్తో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకా శంఉన్నందున మొదటి వారం లో సీట్ల సర్ద బాటు ప్రకటన చేస్తే.బుజ్జగిం చవచ్చునిఅనుకుంటున్నారు. ఎన్నికల సమయానికి కూటమి స్మూత్ గా పోలింగ్ కు వెళ్లేలా ఏర్పాట్లు చేసుకోవాలని అనుకుంటున్నారు. పవన్ కల్యాణ్ ఇటీవల రెండు సీట్లు తమ పార్టీ తరపునపోటీ చేస్తున్నామని ప్రకటించారు. అందులో ఒకటి రాజోలు, రెండోది రాజా నగరం. అంతకు ముందు చంద్రబాబునా యుడు ప్రచార సభల్లో మండపేట, అరకులనుంచి అభ్యర్థుల్ని ప్రకటించారు. ఇది జనసేన పార్టీలో భిన్నాభిప్రాయాలకు కారణం అయింది. పొత్తులో ఉండి ఇలా ఏకపక్షంగా సీట్లు కేటాయించుకుని అభ్యర్థుల్ని ప్రకటించుకోవడం ఏమిటని పార్టీ క్యాడర్ అసంతృప్తి వ్యక్తం చేయడంతో పవన్ సర్ది చెప్పారు. తాను కూడా రెండు సీట్లకు అభ్యర్థుల్ని ప్రకటించారు. తర్వాత నాగేంద్ర బాబు చర్య, ప్రతి చర్య అంటూ పోస్టింగ్ పెట్టడం కూడా వివాదాస్పదమయింది. చివరికి అవి పెరగకుండా చూసుకోవా లని రెండు పార్టీల నేతలు ఓ అభిప్రాయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. నిజానికి టీడీపీ, జనసేన ఎవరెవరు ఎన్ని స్థానాల్లో పోటీ చేయాలన్న అంశంపై ఇప్పటికే ఓ అవగాహనకు వచ్చాయని.. అంతర్గతంగా ఏ ఏ సీట్లు అన్నది కూడా ఖరారు చేసుకున్నారని అంటున్నారు. అభ్యర్థుల అంశంపైనా ఓ అంచనాకు వచ్చారని చెబుతున్నారు. అయితే బీజేపీతో జనసేన పార్టీ చర్చలు జరుపుతోంది. తాము, జనసేన పార్టీ పొత్తులో ఉన్నామని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఇలాంటి సమయంలో అధికారికంగా పొత్తుల ప్రకటన చేయడంలో ఆలస్యం అవుతుంది. పవన్ కల్యాణ్ ఢిల్లీ వెళ్లే అవకాశం ఉందని.. ప్రచారం జరుగుతోంది. వెళ్లినా వెళ్లకపోయినా.. ఫిబ్రవరి మొదటి వారంలో పొత్తుల ప్రకటన, సీట్ల సర్దుబాటు అంశాలపై రెండు పార్టీలు ఓ ప్రకటనచేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. చంద్రబాబు, పవన్ మరోసారి సీట్ల అంశంపై చర్చించేందుకు భేటీ కానున్నారు.

# షర్మిలకు సెక్యూరిటీ పెంచాలి

## ఆమెకు ప్రాణహాని ఉందన్న అనుమానాలు
## మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు సంచలన వ్యాఖ్యలు

విశాఖపట్నం,జనవరి30 : వైఎస్ షర్మిలకు సెక్యూరిటీ పెంచాలని, ఆమెకు కూడా ప్రాణహాని ఉందన్న అనుమానాన్ని మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు వ్యక్తం చేశారు. ప్రతి రోజు ఏదో ఒక అంశాన్ని ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి జగన్‌పై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విరుచుకుపడుతున్న విషయం తెలిసిందే. జగన్‌కు వ్యతిరేకంగా షర్మిల మాట్లాడటం ప్రస్తుతం ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో టీడీపీ నేత అయ్యన్న పాత్రుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'జగన్ చాలా చాలా దుర్మార్గుడు. జగన్‌కు తల్లి, చెల్లి, బాబాయ్ అందరూ ఒక్కటే. అధికారం కోసం ఏమైనా చేస్తాడు. జగన్‌కు వ్యతిరేకంగా షర్మిల గట్టిగా మాట్లాడుతున్నారు. బాబాయిని చంపినట్లు షర్మిలను చంపుతారని నాకు అనుమానం ఉందని అంటూ అయ్యన్న పాత్రుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. షర్మిలకు వెంటనే సెక్యూరిటీని పెంచాలన్నారు. సొంత బాబాయిని చంపేశారని, అందుకే తమకు జగన్ మీద అనుమానం ఉందన్నారు. విశాఖపట్నంలోని తెదేపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అయ్యన్న మాట్లాడారు. జగన్‌కు తల్లి, చెల్లి, బాబాయ్ అనే తేడా లేదు.. నేనో లెక్కా. షర్మిలను అంతమొందించినా ఆశ్చర్య పడక్కర్లేదు. ఆమెకు భద్రత పెంచాలి. రాజశేఖర్‌రెడ్డి ఆస్తిలో షర్మిలకు వాటా రాశారు. అది జగన్ ఇవ్వడం లేదన్నారు. ఇదిలావుంటే తనకూ ప్రాణహాని ఉందని అయ్యన్న అన్నారు. రివాల్వర్ లైసెన్స్ రెన్యువల్ కోసం దరఖాస్తు చేశా. గన్‌మెన్‌ను ఇస్తానని ఎస్పీ అంటే నేనే వద్దనేశా. ఎక్కడ ఉన్నానో గన్‌మెన్‌లే సమాచారం ఇస్తారని వద్దని చెప్పా. అనకాపల్లి ఎంపీ స్థానానికి నా కుమారుడు దరఖాస్తు చేశారు. ఆ అంశం అధిష్ఠానం పరిశీలిస్తోంది' అని అయ్యన్నపా త్రుడు తెలిపారు. భూములను కబ్జా చేయడమే వైకాపా పనిగా పెట్టుకుందని చింతకాయల అయ్యన్నపాత్రుడు విమర్శించారు. అధికారంలోకి వచ్చాక ఉత్తరాంధ్రకు ఏం చేశారో చెప్పగలరా అని సీఎం జగన్‌ను ప్రశ్నించారు.

# భీమిలి సిద్దం సభ కనీవినీ ఎరుగని విజయం



## పార్టీ క్యాడర్‌లో నూతనోత్తేజం
## ప్రభుత్వం చేపట్టిన పనులే సిఎం జగన్ చెప్పారు
## గత బాబు వైఫల్యాలను కూడా ప్రస్తావించారు
## మీడియా సమావేశంలో మంత్రి అంబటి రాంబాబు

అమరావతి,జనవరి30: భీమిలిలో వైఎస్సార్‌సీపీ నిర్వహించిన 'సిద్ధం' సభ కనీవినీ ఎరుగని రీతిలో విజయం సాధించిందని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. తొలిసభ విజయం పార్టీ క్యాడర్‌కు మరింత నూతనోత్తేజం ఇచ్చిందని అన్నారు. అంబటి రాంబాబు మంగళవారం తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. నాలుగున్నరేళ్లుగా అందించిన సంక్షేమ పాలనను సీఎం జగన్ తెలియజేశారని అన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వంలోని వైఫల్యాలను కూడా సీఎం జగన్ వివరించారని తెలిపారు. సీఎం జగన్ వేసిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పలేకపోతున్నారని అన్నారు. చంద్రబాబు కూడా సభలు నిర్వహిస్తున్నా ప్రజాస్పందన లేదని అంబటి ఎద్దేవా చేశారు. తాను ఇది చేశానని చెప్పుకునే స్థితిలో కూడా చంద్రబాబు లేరని అన్నారు. చంద్రబాబు పరిపాలన అంతా తన వర్గం కోసమే జరిగిందని ప్రజలకు కూడా తెలుసని అన్నారు. ప్రజలను మభ్యపెట్టాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చేసిన మేలును సీఎం జగన్ స్పష్టంగా చెప్పారని అన్నారు. చంద్రబాబుకు ఏం విజన్ ఉందో చెప్పగలరా? అని ప్రశ్నించారు. స్కిల్ స్కామ్ కేసులో పట్టుబడి చంద్రబాబు 53 రోజులు జైలులో ఉన్నారని తెలిపారు. తాను తప్పు చేయలేదని మాత్రం చెప్పలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. ఆరోగ్యం బాగాలేదన్న కారణంతోనే బెయిల్ తెచ్చుకున్నారని మండిపడ్డారు. అందితే జుట్టు.. లేకుంటే కాళ్ల ఇదే చంద్రబాబు విజన్ అని దుయ్యబట్టారు. మేనిఫెస్టోతో మళ్లీ మోసం చేసేందుకు చంద్రబాబు బయలుదేరారని ధ్వజమెత్తారు. సాధ్యం కాని హామీలు కూడా నెరవేరుస్తామని చంద్రబాబు చెబుతారని మండిపడ్డారు. చంద్రబాబు శరీరంలో అణువణువూ విషమే ఉందన్నారు. చంద్రబాబకు ఇవే చివరి ఎన్నికలని తెలిపారు. మేనిఫెస్టోను తొలగించడమే చంద్రబాబు విజన్ అని మండపడ్డారు. ఎన్నికలు అయ్యాక వీరంతా హైదరాబాద్‌కు వెళ్లిపోతారని అంబటి అన్నారు. ఏపీలో ఇల్లు కూడా లేని వారందరూ హడావుడి చేస్తున్నారని మండిపడ్డారు. పవన్ కల్యాణ్ సిద్ధం అంటున్నారు... దేనికి సిద్ధం? అని సూటిగా ప్రశ్నించారు. చంద్రబాబు పల్లకి మోసేందుకు సిద్ధమా? అని ఎద్దేవా చేశారు. మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసిన నాయకుడు చంద్రబాబు అని మండిపడ్డారు. పేదలకు సంక్షేమ పాలన అందించడమే కౌరవ సైన్యాన్ని జయించేందుకు సీఎం జగన్ సిద్ధంగా ఉన్నారని అన్నారు. అభిమన్యుడిలా పద్మ వ్యూహాన్ని ఛేదించి వైఎస్ జగన్ మళ్లీ సీఎం అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

# చంద్రబాబు నాయుడు నవ్యాంధ్ర ప్రదేశ్ ద్రోహి

## ఏపీకి ప్రత్యేక హోదా రాకుండా చేసిన ఘనుడు
## రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ నిప్పులు

రాజమండ్రి,జనవరి30 ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు నవ్యాంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ద్రోహి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ నిప్పులు చెరిగారు. మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఏపీకి ప్రత్యేక హోదా రాకుండా చేసింది టీడీపీ చంద్రబాబు అని అన్నారు. పోలవరం ప్రాజెక్టును సర్వ నాశనం చేసింది చంద్రబాబు అని ఆరోపించారు. ఈ విషయంలో టీడీపీ నేతలు, ఇంజనీరింగ్ అధికారులు ఎంతమందిని తీసుకొచ్చినా నేను ఒక్కడినే చర్చకు వస్తా.. చంద్రబాబుకు ఆ దమ్మూ ధైర్యం ఉందా అని సూటిగా ఎంపీ భరత్ ప్రశ్నించారు. నలభై సంవత్సరాల రాజకీయ అనుభం, 14 సంవత్సరాలు సీఎం చేశానని గొప్పలు చెప్పుకోవడం తప్పిస్తే, రాష్ట్రంలో ఏ ఒక్క నియోజకవర్గాన్నైనా తాను రాజమండ్రిని అభివృద్ధి చేసినట్టు, కనీసం నాలుగో వంతైనా చేశావా అని చంద్రబాబును ఉద్దేశించి ప్రశ్నించారు. పుష్కరాలకు రూ.2 వేల కోట్లు శాంక్షన్ చేశావని చెప్పుకోవడం తప్పిస్తే.. ఆ నిధులతో రాజమండ్రిలో ఏమి చేశావో చెప్పగలవా.. చూపగలవా అని ప్రశ్నించారు. పందికొక్కుల్లా బొక్కేసి నీతిపరుల్లా ఫోజులా అని వ్యాఖ్యానించారు. 'నేను ఎంపీగా ఈ నాలుగున్నర ఏళ్ళలో కేవలం రూ.400 కోట్లతో రాజమండ్రి రూపు రేఖలు మార్చా. ఎప్పుడొచ్చామన్నది కాదు.. ఎంత అభివృద్ధి ఎవరి కాలంలో జరిగిందనేది ప్రధానం. పార్లమెంటులో నేను మాట్లాడినట్టుగా నీ పార్టీ ఎంపీలు గత పది సంవత్సరాల రికార్డు పరిశీలించి చెప్పు. రాష్ట్ర, జాతీయ సమస్యలపై లోక్‌సభలో ఎక్కువగా మాట్లాడింది నేనే. నీకేమైనా దమ్మూ ధైర్యం ఉంటే రాజమండ్రిలో ఎమ్మెల్యేగా నాపై పోటీ చేయి. నువ్వు కాకపోతే నీ కొడుకు పప్పు సుద్ద లోకేష్ నైనా ఇక్కడికి పంపి నన్ను ఓడించు' అని భరత్ సవాల్ విసిరారు. ఆవ భూములలో రూ.150 కోట్లు కొట్టేశానని, వర్కులో 15 శాతం తీసుకుంటానని అభాండాలు వేశావు. ఒక్క దాంట్లో అయినా నిరూపించగలవా అని చంద్రబాబును ఉద్దేశించి ఎంపీ భరత్ సూటిగా ప్రశ్నించారు.

# సంపాదకీయం

బుధవారం 31-01-2024

## దేశంలో కులగణన రాజకీయాలు !

దేశంలో కుల రాజకీయాలు, వర్గ రాజకీయాలు నడుస్తున్నాయి. రాజకీయ నాయకుల ఎజెండా ఓట్లు కొల్లగొట్ట డమే తప్ప మరోటి కాదు. కులాల వారీగా విభజించి ఓట్లు కొల్లగొట్టే ఎత్తులకు ప్రయత్నాలు మొదల య్యాయి. దీనిని అడ్డుకోవాలన్న ధ్యాస మేధావివర్గంలో లేకుండా పోతోంది. బీహార్‌లో మొదలైన కులగణన చిచ్చు..ఇప్పుడు దేశంలో క్యాన్సర్‌లా విస్తరిస్తోంది. నిజానికి ఆర్థిక అసమానతలపై జనాభా గణన జరగాలి. ఏ గ్రామానికి వెళ్లినా ఉన్నవారెవరో..లేని వారెవరో ప్రత్యక్షంగా కనినిస్తుంది. ఇళ్లు ఉన్నవారు లేని వారు కూడా కనినిస్తారు. ఆర్థికంగా బలవంతులు ఎవ్వరో..బలహీనులు ఎవ్వరో కనిపిస్తుంది. అంతెందుకు ఇప్పుడున్న తెల్ల రేషన్ కార్డుదారుల్లో వేలాదిమంది ఆర్థికంగా ఉన్నతవర్గాలు ఉన్నాయి. ఆరోగ్యశ్రీ, ఫీజు రియంబర్స్‌మెంట్ పొందేందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో తెల్ల కార్డులు పొందారు. ఈ రెండు రాష్ట్రాల్లో కార్డుల ఆధారంగా వారి ఆర్థికస్థితిగతులను లెక్క కట్టగలమా అన్నది చెప్పాలి. కులగణన చేపట్టాలని ఇరు తెలుగు రాష్ట్రాల్లో తీసుకున్న నిర్ణయం వల్ల కులాల సంఖ్య తేలవచ్చు.. కానీ ఆర్థికస్థితిగతులు తేలవు. కులాల కుంపట్లు పోవాలని కోరుతున్న వారే ఇప్పుడీ కులగణనకు పూనుకోవడం దారుణం. కారణమేంటంటే కులాల వారీగా ఓట్లు పొందాలన్న రాజకీయ కారణమే వారిని ఇలా చేయిస్తోంది. సామాజిక వెనకబాటుతనం గతంలో లాగా లేదు. కులాల మధ్య అంతరాలను తొలగించాల్సిందే. సమాజంలో అంతా ఒక్కటే అన్న భావన పెంపొందించే చర్యలు కావాలి. కులాల ఆధారంగా ఇది సాధ్యం కాదు. దేశ రాజకీయాల్లో ఇప్పుడు వీస్తున్న గాలి కులగణన, అంటే వెనుకబడిన తరగతుల జనాభా లెక్కలు తేల్చడం, కులాల వారీగా జన గణనను చేపట్టడం మాత్రమే అవుతుంది. అలాంటి వారి ఆర్థిక స్థితిగతులను కూడా చేపడితే..మున్ముందు వెకబడిన వర్గాలకు ఏవైనా పథకాలు అమలు చేయాలన్నప్పుడు ఇలాంటి వారిని గుర్తించడం సులవు కాగలదు. జాతీయ స్థాయిలో దీనిని నిర్వహించడానికి ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరాకరించింది. ఇది సమాజాంలో అసంతృప్తులకు, విభజనకు కారణం అవుతుందని భావించారు. ఇది ముమ్మాటికీ నిజం. దీంతో సమాజంలో చీలిక వస్తుంది. అంతరాలు ఏర్పడుతాయి. అయితే ఈ వాదాన్ని ఎవ్వరు కూడా పట్టించు కోవడం లేదు. కాంగ్రెస్ పార్టీ జాతీయస్థాయిలో కులగణనకు అంగీకరించింది. ఈ క్రమంలో తెలంగాణలో కులగణనకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పూనుకుంటోంది. గతంలోనే బీహార్ లోని నితీశ్ కుమార్ నాయకత్వంలోని జెడి (యు)–, ఆర్‌జెడిల మహాఘట్ బంధన్ ప్రభుత్వం తొలిసారిగా ఆ రాష్ట్రంలో కులప్రాతిపదిక జనాభాలెక్కల సేకరణను పూర్తి చేసింది. ఆంధ్రప్రదేశ్ కూడా దీనిని చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కులగణన ఆవశ్యకతను గుర్తించి తాము అధికారంలోకి వస్తే జాతీయ స్థాయిలో దీనిని జరిపిస్తామని ప్రకటించారు. తెలంగాణలో కులగణనను చేపడతామని మొన్న జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచార సమయంలో రాహుల్ గాంధీ వాగ్దానం చేశారు. అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తాజాగా నిర్ణయం తీసుకొంది. త్వరలో జరగబోయే బడ్జెట్ సమావేశాల్లోనే కుల గణనకు సంబంధించిన బిల్లు ప్రవేశపెడతారని తెలుస్తు న్నది. దీనికి సంబంధించిన విధివిధానాల ఖరారుకు ప్రత్యేక కమిటీ వేసి బీహార్‌లో జరిగిన పద్ధతిని అధ్యయనం చేయించనున్నారని సమాచారం. రాష్ట్రంలో కులగణన చేపట్టబోతున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాహుల్ గాంధీ అభినందించారు. ఎందుకంటగే ప్రకటించిన హామీ మేరకు ముందుకు సాగుతున్నారు. నిజానికి దీని అవసరం లేదని వారు గుర్తించడం లేదు. సమాజంలో అంతరాలను తొలగించే ప్రయత్నం కానీ, అధ్యయనం కానీ జరగడం లేదు. దేశంలో అత్యధిక జనం ఇంకా పేదరికంలోనే మగ్గుతున్నారు. సగానికి మించిన జన సంఖ్య సరైన తిండి, ఇల్లు, ఇతర మానవీయ జీవన సౌకర్యాలకు దూరంగా బతుకుతున్నారు. ఈ పేదరికం అన్నది కులాన్ని అంటిపెట్టుకొని లేదు.. ఉన్నతవర్గాలుగా చెబుతున్న అనేక కులాల్లో పేదలు లెక్కకు మిక్కిలి ఉన్నారు. బ్రాహ్మణవర్గాల్లో నేటికీ యాచకవృత్తితో బతుకుతున్న వారు లక్షల్లో ఉన్నారు. వీరిని ఉన్నత కులాలుగా పిలుస్తున్నా..వీరికి ఏ పథకం అందడం లేదు. నిజానికి భారతదేశంలో శ్రామికవర్గాలకు చెందిన వారే ఇప్పటికీ దుర్భర దారిద్య్రంలో ఉన్నారు. ఇందులో అన్ని కులాల వారు ఉన్నారు. తమ బతుకుదెరవు కోసం వీరు నిత్యకూలీలుగా ఉన్నారు. వీరికి సరైన న్యాయం జరగాలంటే కులాలవారీ జనగణన అవసరం లేదు. కుటుంబాల ఆధారంగా ఆర్థిక గణన జరగాలి. కొత్తగా మరికొన్ని కులాల వారికి రిజర్వేషన్లు కల్పించాలన్న ఆలోచనలు కూడా మంచిది కాదు. అమెరికాలో నేటికీ కులాల ఆధారంగా లెక్కలు తీయడం లేదు. ఇక్కడి నుంచి అక్కడికి వెళ్లిన వారు తమ కులాల గురించి మాట్లాడడం లేదు. బ్రిటిష్ వారు 1931లో సేకరించిన కులాలవారీ లెక్కల తరవాత సమాజంలో మార్పులు వచ్చాయి. అనేక కులాల వారు స్వశక్తితో పైకి వచ్చారు. తమకంటే హోదాను ఏర్పరచుకున్నారు. సమాజంలో ఉన్నతవర్గాలుగా చెలామణి అవుతున్నారు. ప్రభుత్వాలు ఇప్పటికీ కులాల కుంపట్ల మీదనే ఆధారపడుతున్నాయి. ఏ వర్గానికి, ఏ మేలు చేయాలన్నా కులాల ఆధారంగానే లెక్కలు వేస్తున్నారు. ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోవడం లేదు. నిజానికి సమగ్ర సామాజిక సర్వే తప్పనిసరి. విద్య, ఉద్యోగాల్లో దక్కుతున్న రిజర్వేషన్లు అర్హులకు దక్కడం లేదు. రిజర్వేషన్లు పొందిన వారు ఆర్థికంగా బాగుపడ్డా ఇంకా కులాల ఆధారంగా లబ్ధి పొందుతు న్నారు. దీనిని తొలుత నిర్మూలించాలి. కులాల ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం మంచిదే అయినా.. అర్హులను కూడా గుర్తించాలి. అర్హులకే ప్రభుత్వ పథకాలు అందాలి. ఆర్తిక అసమానతలే ఇందుకు గీటురాయి కావాలి. కులగణన ఆధారంగా కేవలం రాజకీయంగా మాత్రమే లబ్ధి పొందగలరని భావించాలి.

## వంటా-వార్పు కార్యక్రమానికి తరలి వెళ్లిన విఓఏ లు...




విభారే న్యూస్ డోన్ మాప్రతినిధి :– జనవరి 30సిఐటియు ఆధ్వర్యంలో వివోఏల సమస్యల పరిష్కారానికై విజయవాడలోజరిగే 36 గంటల ధర్నావంటా–వార్పు కార్యక్రమానికి డోన్ నుండి వివోఏలు తరలి వెళ్లినట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి టి.శివరాం తెలిపారు.ఏపీ వెలుగు వివోఏ ఉద్యోగుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు బి.మధు సూదన్ నాయుడు, టి.బి. లక్ష్మణ్,కోశా ధికారి ఇ.గుండాలయ్య ల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ప్రశాంతి ఎక్స్ప్రెస్ లో వెళ్లారన్నారు ఈ సందర్భంగా టి.శివరాం మాట్లాడుతూవివోఏ లకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకు భిన్నంగా మూడు సంవత్సరాలు సర్వీస్ దాటిన వివోఏల స్థానంలో కొత్తవారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అన్యాయమని 20 ఏళ్లుగా పనిచేస్తున్న వివోఏలనువారికుటుంబాలను వీధుల పాలు చేసే3 సంవత్సరాల కాల పరిమితి సర్కులర్ ని వెంటనే రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని,10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,వివోల మెర్జ్ఆపాలని,అన్నిరకాలబకాయిలువెంటనే చెల్లించాలని,15 సంఘాల లోపు ఉన్న వివోఏలకు వేతనాలు చెల్లించాలని,వివోల జనరల్ బాడీ తీర్మానాలు లేకుండా కొత్త వివోఏలను నియమించిన అధికారులపై చర్యలు తీసుకోవాల ని,వేతనాల చెల్లింపులో అధికారుల జోక్యం నివారించాలని,సంఘసభ్యులకుఅభయహస్తం ఇన్సూరెన్స్, పెన్షన్,ఐదు లక్షలకు వడ్డీ రాయితీ ఇవ్వాలని,20 లక్షల వరకు 0 వడ్డీ వర్తింపచేయాలని,స్త్రీ నిధి సొమ్ము ప్రభుత్వ అవసరాలకు కాకుండా సభ్యుల అభివృద్ధికి ఖర్చు చేయాలని తదితర డిమాండ్ల సాధనకై విజయవాడలో జనవరి 30,31న 36 గంటల ధర్నా వంటా–వార్పు కార్యక్రమం జరుగుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ ధర్నా కార్యక్రమానికి నాయకులు ఎస్.కే. దస్తగిరి,కె.చిన్నపుల్లయ్యఆర్.వెంకటరాముడు, హెచ్.బాలహనుమంతుప్రకాష్,పి.సరోజ,బి. భాగ్య లక్ష్మి,వై శిరీష,బి.రంగమ్మ, టి.మహేశ్వరి, ఎ.సునీత,బి.అనురాధ,టి.అమృతవాణి లతోపాటు 30మందివివోఏలు వెళ్లినట్లు ఆయన తెలియజేశారు.

## అభివృద్ధి వైపు నంద్యాల :ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 30–నంద్యాల పట్టణం ఓల్డ్ టౌన్ 3,4,5,6 వార్డు పరిదిలోని నడిగడ్డలో ఆత్మకూరు బస్ స్టాండ్ నుండి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు సీసీ మెయిన్ రోడ్డును, త్రాగునీటి పైప్ లైన్ ను కౌన్సిలర్ ఆరిఫ్ నాయక్ అధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు హబీబుల్లా, మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు పాంషావలి, స్థానిక కౌన్సిలర్ లు ఘనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నంద్యాల పట్టణంలోని ఓల్డ్ టౌన్ ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....నంద్యాల ఓల్డ్ టౌన్ ప్రాంతంలో 2కోట్ల25 లక్షల వ్యయంతో నూతన సీసీ మెయిన్ రోడ్డును, త్రాగునీటి పైప్ లైన్ నిర్మించి ప్రజలకు అంకితం చేయడం గర్వంగా, సంతోషంగా ఉందన్నారు. అలాగే ఓల్డ్ టౌన్ ప్రాంతంలోని అన్ని వార్డులలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టు, ఇతర అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ప్రతిపక్ష టీడీపీ నాయకులకు ఓల్డ్ టౌన్, ఈ ప్రాంతంలో నివసిస్తున్న ముస్లిం మైనార్టీలు, వారి ఓట్లు గుర్తుకు వస్తాయని, అభివృద్ధిని చేసేందుకు మాత్రం వారికి గుర్తుకు రాదన్నారు. టీడీపీ నాయకులు ఉప ఎన్నికల సందర్భంగా నంద్యాల పట్టణ ప్రజలకు అభివృద్ధి చేస్తామంటూ మాయమాటలు, హామీలను గుప్పించి ఓట్లను దండుకున్నారే తప్ప ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎపి మెప్మా డైరెక్టర్ కలాం భాష, ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శశికలారెడ్డి, ఆప్కో డైరెక్టర్ సుబ్బరాయుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ పామ్ షావలి, కౌన్సిలర్స్ సమద్, బాషీద్, సాదిక్ ,చంద్రశేఖర్ రెడ్డి కోఆప్షన్ సభ్యులు పడకండ్ల సుబ్రమణ్యం, సలాం ముల్లా, వైసీపీ నాయకులు చంద్ బి, గోపాల్ రెడ్డి, భీమినిపల్లె వెంకటసుబ్బయ్య, టివి రమణ, రహమతుల్లా, దేవనగర్ బాషా, రామచంద్రుడు, జలీల్ బాష, పైలట్, గోరేబాషా, నవభారత్ హుస్సేన్, కిరణ్ కుమార్, లక్ష్మినారాయణ, గన్ని బ్యాగ్స్ షేక్షా, డిఎస్ రసూల్, సాయిరాం రెడ్డి , నాగరాజు, వార్డు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ కార్యదర్శిగా చల్లా మద్దిలేటి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 30 నంద్యాల బిజెపి పట్టణ కార్యదర్శిగా చల్లా మద్దిలేటి నీ నియమించినట్లు బిజెపి పట్టణ అధ్యక్ష్యులు కశెట్టి చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం నంద్యాల బిజెపి కార్యాలయంలో నంద్యాల బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు సమక్షంలో వడ్డెర సంఘానికి చెందిన చల్లా మద్దిలేటి నీ బిజెపి పట్టణ కార్యదర్శి గా ప్రకటించారు.ఈ సందర్భంగా చల్లా మద్దిలేటి మాట్లాడుతూ గతంలో వడ్డెర సంఘం వారితో ఓట్లు వేయించుకున్నారే తప్ప ఏనాడూ పదవులు,సమస్యలు తీర్చే వారు కాదని అన్నారు.కొద్ది రోజుల క్రితమే బిజెపి పార్టీలో చేరిన నాకు మంచి గుర్తింపు నిచ్చారని అన్నారు.వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు స్వాతి తదితరులు పాల్గొన్నారు

## జాతిపిత సేవలు మరువ లేనివి: బిజెపి

### నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు



–విభారెన్యూస్నంద్యాలమాప్రతినిధిజనవరి 30– జాతి పిత మహాత్మాగాంధీ సేవలు మరువ లేనివనీ స్వాతంత్రోద్యమ పోరాటంలో ధైర్యశాలి గా గాంధీజీ నిలిచాడని భారతీయ జనతా పార్టీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు పేర్కొన్నారు. మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ చౌక్ లో ఉన్న మహత్మ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మదు . ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షులు కాశెట్టి చంద్రశేఖర్, గంగాధర్, ఉపేంద్ర, లక్ష్మి రెడ్డి, చల్ల మధు, మహిళా నాయకులు స్వాతి, అరుణ, మధుర, పద్మ, బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## కోసిగి మండలం నూతన ఏపీఓగా చంద్రశేఖర్

కోసిగి,జనవరి30(విభారెన్యూస్)మంత్రాలయంనియోజకవర్గం కోసిగి మండలంఏపీఓగాచంద్రశేఖర్ నూతనంగాబాధ్యతలు చేపట్టిన తర్వాత మంగళవారం స్థానిక తాహశీల్దార్ కార్యాలయం నందు కోసిగి మండల ఇంచార్జ్ పి మురళీ మోహన్ రెడ్డినిమర్యాదపూర్వకంగాకలిసిపూలమాల వేసి,సత్కరించారు. ఈసందర్బంగా కోసిగి మండలంలో ఉపాధి హామీ కూలీల సంఖ్యను పెంచుతూ, గతంలో కంటే పనిదినాలను పెంచి ఉపాధి కల్పిస్తూ, వలసలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏపీఓకు మురళీ రెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో తాహశీల్దార్ రుద్రగౌడ్,ఆదోని క్లస్టర్ టిఏ గిడ్డయ్య తదితరులు పాల్గొన్నారు.



## రెండు నిండు ప్రాణాలను బలి తీసుకున్న అక్రమ సంబంధం

**కోసిగి స్మశానంలో ఆత్మహత్య చేసుకొని విగత జీవిగా పడివున్న మహిళ ప్రియుడి మృతిని తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుని ఉంటుందని గ్రామస్తుల అనుమానం**



కోసిగి,జనవరి30 (విభారె న్యూస్) నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాల్సిన రెండు నిండు ప్రాణాలు అక్రమ సంబందంతో గాలిలో కలిసి పోయాయని చెప్పవచ్చు. మండల కేంద్రమైన కోసిగిలోని సిద్ధప్ప పాళ్యం స్మశాన వాటికలో 35 సంవత్సరాల వివాహిత మహిళ ప్రియుడి మృతిని తట్టుకోలేక ప్రియుడి సమాదికి సమీపంలో ఆత్మహత్య చేసుకొని విగత జీవిగా పడివున్న సంఘటన గ్రామంలో చర్చ నీయాంశంగా మారింది. గ్రామస్తుల వివరాల మేరకు కౌతాళం మండలం వల్లూరు గ్రామానికి చెందిన వడ్డే అంపమ్మ (35)కు వివాహమై ముగ్గురు సంతానం ఉన్నారు.అయితే గత ఆరు సంవత్సరాల క్రితం వల్లూరులో తన భర్త తో విడిపోయి అంపమ్మ కోసిగి కి మకాం మార్చి సాయిబాబా దేవాలయం సమీపంలో ఒంటరిగా నివాసం ఉంటుంది.అయితే ,ఇటీవల కోసిగిలో అనుమానాస్పదంగా మృతి చెందిన కోసిగి వడ్డేగేరికి చెందిన వడ్డే రాముడుతో అక్రమ సంబంధం పెట్టుకొని సహజీవనం చేస్తూ జీవిస్తుందని గ్రామస్తులు తెలిపారు.. అయితే ప్రియుడు రాముడికి కూడా వివాహం అయివుండడంతో మృతురాలు అంపమ్మ తరుచూ ప్రియుడు రాముడితో గొడవ పడేదని పలు మార్లు పోలీస్ స్టేషన్ లో కూడా వీరిద్దరి పంచాయతి జరిగినట్లు తెలిసింది. అయితే గత 4 రోజుల క్రితం కోసిగిలోని రైల్వే గేటు సమీపంలోగల ఉలిగయ్య పొలం దగ్గరకు బహిర్భూమి కని వెళ్లి అనుమానాస్పద స్థితిలో రాముడు మృతి చెందాడు.దీంతో మృతుని భార్య పద్మావతి మాత్రం తన భర్తను అంపమ్మ హత్య చేయించిందని, తన భర్తతో అక్రమ సంబంధం పెట్టుకొని ,మోటార్ సైకిల్ కూడా కొనించిందని ఈమధ్య కాలంలో గొడవపడి మోటార్ సైకిల్ ను కుడా గుంజు కునిందని ఈ మధ్య తన భర్తను బాగా టార్చర్ చేసిందని ఇందులో భాగంగానే హత్య చేయించిందని ఆరోపించింది. ఇంతలో ఏమైందో తెలియదుకాని అంపమ్మ కోసిగి స్మశాన వాటికలో ప్రియుడు సమాదికి కొంతదూరంలో ఆత్మహత్య చేసుకుని మృతి చెంది విగత జీవిగా పడి ఉంది.మృతదేహంను చూసేందుకు తండోపతండాలుగా చేరుకున్న గ్రామస్తులు ప్రియుడు రాముడు మృతిని తట్టుకోలేక రాముడు సమాదికి పూలదండలు వేసి,నివాళులు అర్పించి , సమాధి పై బైక్ తాళాలుపెట్టి, ఒక మొలతాడు ఉంచి ఆత్మహత్య చేసుకునిందని గ్రామస్తులు చర్చుకుంటున్నారు. అయితే మృతురాలి తల్లి అమరమ్మ కూడా తన కూతురు అంపమ్మ ప్రియుడి మృతిని తట్టుకోలేక మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుందని పిర్యాదు ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఏది ఏమైనప్పటికి అక్రమ సంబంధం వలన రెండు కుటుంబాలుచిన్నా భిన్నం కావడమే కాకుండా మృతురాలి అంపమ్మ పిల్లలను సైతం అనాదులను చేసిందని గ్రామస్తులు అంటున్నారు.చివరి నిమిషంలో కూడా ప్రియుడి సమాధిని గుర్తించలేక ప్రియుడి సమాది అనుకోని సమీపంలో గల మరొకరి సమాదికి పూలదండలు వేసి నివాళులర్పించి,బైక్ తాళాలు పెట్టి,మొలతడువుంచి ఆత్మహత్య చేసుకోని విగతజీవిగా పడివుండడం గ్రామస్తులను కలిచి వేసింది.అక్రమ సంబంధాలు కొనసాగించే వారికి కనువిప్పు లాగా ఉంది ఈ సంఘటన అని చూపరులు చర్చుకుంటున్నారు.

## తల్లి సెంటిమెంట్ వర్క్ అవుట్ అవుతుందా

కడప, జనవరి 30, రాష్ట్రంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు షర్మిల రూపంలో పెద్ద సవాలే ఎదురవుతోంది. ఒకపక్క ప్రతిపక్షాలు చేసే విమర్శలకు సమాధానాలు చెప్పడంతోపాటు మరోపక్క జగన్ చెల్లెలు షర్మిల సంధించే బాణాలకు కూడా స్పందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజకీయపరమైన విమర్శలకు పార్టీ నాయకులు సమాధానం చెప్పేందుకు వైసీపీ నాయకులు సిద్ధంగా ఉన్నారు. కానీ, షర్మిల చేస్తున్న కుటుంబపరమైన విమర్శలు, ఆరోపణలకు సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత ఆ కుటుంబ సభ్యులుపైనే ఉంటుంది. షర్మిల చేస్తున్న ఆరోపణలపై సీఎం జగన్ స్పందిస్తే షర్మిలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించినట్టు అవుతుంది. ఈ నేపథ్యంలో వైసీపీ షర్మిలను రాజకీయంగా, వ్యక్తిగతంగా ఎదుర్కొనేందుకు వైసీపీ వ్యూహాత్మకంగా అడుగులు ముందుకు వేస్తోంది. ఇప్పటికే రాజకీయ విమర్శలను ఎక్కుబెట్టిన షర్మిల.. తాజాగా కుటుంబ పరమైన విమర్శలు, ఆరోపణలను తీవ్రతరం చేసింది. ఇవన్నీ వైసీపీని ఇరకాటంలో పెట్టేలా ఉంటున్నాయి. దీంతో అప్రమత్తమైన వైసీపీ అధిష్టానం షర్మిలకు చెక్‌పెట్టేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలో అన్నా, చెల్లెలు మధ్య సాగుతున్న రాజకీయ రణక్షేత్రాన్ని ఏ తల్లి కూడా స్వాగతించదు. కానీ, వైఎస్ విజయమ్మకు ఈ పరిస్థితి ఏర్పడింది. షర్మల కుటుంబ విషయాలను రోడ్డు మీదకు వచ్చి ఆరోపణలు చేస్తుండడంతో జగన్ తన తల్లి వద్ద ఇదే విషయాన్ని ప్రస్తావించినట్టు చెబుతున్నారు. తాను షర్మిలపై విమర్శలు చేయడం కంటే.. నువ్వే బయటకు వచ్చిన వాస్తవాలను చెప్పాలని కోరినట్టు చెబుతున్నారు. అదే సమయంలో పార్టీకి అండగా వచ్చే ఎన్నికల్లో ప్రచారాన్ని నిర్వహించాల్సిందిగా సీఎం జగన్‌తోపాటు ఇతర కుటుంబ సభ్యులు విజయమ్మను కోరినట్టు ప్రచారం జరుగుతోంది. దీనిపై విజయమ్మ సానుకూలంగా స్పందించారని చెబుతున్నారు. మంచి ముహూర్తం చూసి పార్టీ కోసం ప్రచారాన్ని నిర్వహిస్తారు. వైఎస్ షర్మిల సీఎం జగన్‌పై చేస్తున్న అనేక విమర్శలు, విజయమ్మ సమాధానం చెబుతారని భావిస్తున్నారు.

# రాజ్యసభ కోసం పార్టీల కసరత్తు

విజయవాడ, జనవరి 30, రాజ్యసభ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడటంతో ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన పార్టీలు లెక్కలేసుకుంటున్నాయి. ఇప్పటికే పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో అనర్హత వేటు అంశం కొలిక్కి చేరడంతో ఎవరి లెక్కలు వారు వేసుకుంటున్నారు. వాస్తవంగా తెలుగుదేశం పార్టీకి రాజ్యసభ సీటు దక్కించుకునేంత బలం లేకపోయినప్పటికీ గత ఎమ్మెల్సీ ఎన్నికల మాదిరిగా ఏదొకటి జరగకపోతుందా అనే ఆశతో ఉంది. ఆంధ్రప్రదేశ్ నుంచి మూడు రాజ్యసభ సభ్యుల స్థానాలు ఖాళీ అవుతున్నాయి.తెలుగుదేశం పార్టీ ఎంపీ కనకమేడల రవీంద్ర కుమార్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, భారతీయ జనతాపార్టీ ఎంపీ సీఎం రమేష్ పదవీకాలం ముగుస్తుండటంతో రాష్ట్రంలో మూడు సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే రాజ్యసభ ఎన్నిలకు సంబంధించి షెడ్యూల్ కూడా విడుదల అయింది? సాధారణంగా ప్రస్తుతం ఉన్న పరిస్దితుల్లో ఈ మూడు ఎంపీ సీట్లను అసెంబ్లీలో పూర్తి మెజారిటీ కలిగిన వైసీపీ గెల్చుకోవాల్సి ఉంది. కానీ సార్వత్రిక ఎన్నికల వేళ మారిన పరిస్థితులతో వీటిపై ఉత్కంఠ నెలకొంది. మూడేళ్ల క్రితం తన పదవికి రాజీనామా చేసిన గంటా శ్రీనివాస్ రాజీనామానను అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆమోదించారు. అలాగే మూడేళ్లుగా పార్టీలు మారిన మరో 8 మంది ఎమ్మెల్యేలపై వచ్చిన అనర్హత వేటు ప్రక్రియ కూడా చివరి దశకు చేరుకుంది. స్పీకర్ నిర్ణయం వెలువడిన తర్వాత దానికనుగుణంగా ఎమ్మెల్యేల లెక్క తేలనుంది. ఈలోగా మూడు సీట్లకు అభ్యర్ధులను ఎంపిక చేసే పనిలో పడ్డారు వైసీపీ అధినేత జగన్.ఏ రాష్ట్రంలో అయినా రాజ్యసభ ఎన్నికల్లో ఖాళీ అయిన సీట్లు, ఆ రాష్ట్ర అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యే సీట్ల లెక్క ఆధారంగా నిర్ణయిస్తారు. దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం మూడు స్థానాలు ఖాళీ అవుతున్నాయి. అసెంబ్లీలో మొత్తం సీట్లు 175 ఉన్నాయి. ఈ లెక్కన చూస్తే ఒక్కో సీటుకు 44 మంది ఎమ్మెల్యేల ఓట్లు అవసరం అవుతాయి. ఒకవేళ ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపడితే 8 మంది ఎమ్మెల్యేలతో పాటు గంటా శ్రీనివాస్ కూడా లెక్కలోకి వస్తారు. ఇక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి కూడా రాజీనామా చేశారు. ఈ లెక్కన పదిమంది ఎమ్మెల్యేలను తీసివేస్తే మిగిలిన 165 సీట్ల ప్రకారం ఒక్కో ఎంపీ అభ్యర్ధికి 41 మంది ఓట్లు అవసరం అవుతాయి. ఎలా చూసినా అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఇబ్బంది ఏమీ ఉండదు.దీంతో ఈ మూడు స్థానాలు తమకే దక్కుతాయనే నమ్మకంతో అభ్యర్ధుల ఎంపికపై కసరత్తు చేస్తున్నారు అధినేత జగన్మోహన్ రెడ్డి. మొత్తం మూడు స్థానాలకోసం ముగ్గురు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వీరిలో పాయకరావుపేట సిట్టింగ్ ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఉన్నారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన గొల్ల బాబూరావు మొదటి నుంచీ పార్టీపై, సీఎం జగన్ పై విధేయతగా ఉన్నారు. తాజాగా ఈయన స్థానంలో మరొకరికి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చి గొల్ల బాబూరావును రాజ్యసభకు పంపాలనే ఆలోచనలో సీఎం జగన్ ఉన్నట్లు తెలిసింది. ఇక ఒంగోలు మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి పేరు కూడా దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. గతంలోనే రాజ్యసభకు వైవీ సుబ్బారెడ్డి పేరు పరిశీలించినప్పటికీ అప్పట్లో ఉన్న పలు సామాజిక సమీకరణాల్లో భాగంగా సుబ్బారెడ్డికి అవకాశం దక్కలేదు.ఈసారి వైవీకి సీఎం జగన్ అవకాశం ఇస్తారని తెలుస్తోంది. మరోవైపు చిత్తూరు జిల్లా సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేరు కూడా పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. శ్రీనివాసులు ఇప్పటికే మూడుసార్లు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చి వెళ్లారు. బలిజ సామాజిక వర్గంలో శ్రీనివాసులుకు మంచి పేరు ఉండటంతో ఈయన పేరు కూడా పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మరో వైపు కడప జిల్లాకు చెందిన మేడా రఘునాధరెడ్డిని కూడా పెద్దల సభకు పంపించే ఆలోచనలో సీఎం జగన్ ఉన్నట్లు తెలుస్తోంది. రాజంపేట సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జున రెడ్డికి స్వయంగా సోదరుడు మేడా రఘునాధరెడ్డి? గతంలోనే రఘునాధరెడ్డికి అవకాశం ఇవ్వాలని సీఎం జగన్ అనుకున్నప్పటికీ మల్లిఖార్జున రెడ్డికి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వడంతో ఈయనకు చాన్స్ ఇవ్వలేదు.దీంతో ఈసారి రఘునాధరెడ్డికి అవకాశం ఇస్తే ఎలా ఉంటుందనే ఆలోచనలో కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నట్లు పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం.ఈ నలుగురిలో త్వరలో ముగ్గురు పేర్లను అధిష్టానం అధికారికంగా ఖరారుచేసే అవకాశం ఉందంటున్నారు పార్టీలోని ముఖ్యనేతలు?ఈసారి జరుగుతున్న ఎన్నికలతో రాజ్యసభలో తెలుగుదేశం పార్టీ ప్రాతినిథ్యం పూర్తిగా కోల్పోనుండగా వైసీపీ బలం పెరగనుంది.

టీడీపీ బరిలో వర్ల రామయ్య, కోనేరు సురేష్‌గతంలో ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి జరిగిన ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అనూహ్యంగా ఒక సీటు దక్కించుకుంది. టీడీపీ తరపున బరిలో నిలిచిన పంచుమర్తి అనురాధ గెలుపుతో ఒక ఎమ్మెల్సీ స్థానం కైవసం చేసుకున్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణ రెడ్డి,కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,మేకపాటి చంద్రశేఖర్ రెడ్డితో పాటు ఉండవల్లి శ్రీదేవి తెలుగుదేశం పార్టీ అభ్యర్ధికి ఓటు వేసారు. దీంతో వైఎస్సార్?సీపీకి భారీగా నష్టం జరిగింది. అయితే ఈసారి ఇలాంటి పరిస్థితి రాకుండా వైసీపీ జాగ్రత్త పడుతున్నప్పటికీ తెలుగుదేశం పార్టీ మాత్రం ఒక సీటు తమకే వస్తుందని ధీమా వ్యక్తం చేస్తుంది. అందుకే రాజ్యసభ ఎన్నికల్లో తమ అభ్యర్ధిని బరిలో దింపుతామంటున్నారు ఆ పార్టీ నేతలు.తెలుగుదేశం పార్టీ గత ఎన్నికల్లో మొత్తం 23 స్థానాలు గెలవగా వారిలో నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీ చెంత చేరారు. మరో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామాను స్పీకర్ ఆమోదించారు. దీంతో టీడీపీకి కేవలం18 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. అయితే ఎమ్మెల్యేల అనర్హత పై స్పీకర్ నిర్ణయం తీసుకుంటే ఒక్కో రాజ్యసభ స్థానానికి 41 మంది ఎమ్మెల్యేల బలం అవసరం ఉంటుంది. ఎలా చూసుకున్నా కూడా టీడీపీ విజయానికి అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. అయినా రాజ్యసభ ఎన్నికల కోసం ఇద్దరి పేర్లు పరిశీలిస్తుంది

# సిట్టింగ్ ఎమ్మెల్యేల ధిక్కార స్వరాలు

తిరుపతి, జనవరి 30, రుపతి జిల్లా వైసీపీలో సత్యవేడు సెగ కాక రేపుతోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ధిక్కార స్వరం రీసౌండ్ ఇస్తోంది. మంత్రి పెద్దిరెడ్డి ఫ్యామిలీని టార్గెట్ చేసిన ఎమ్మెల్యే ఆదిమూలం తనకు సత్యవేడు టికెట్ దక్కకపోవడం వెనుక పెద్దిరెడ్డి కుట్ర ఉందని ఆరోపించడం కలకలం రేపింది. మరో పార్టీతో చేతులు కలిపిన ఎమ్మెల్యే ఆదిమూలం లోపాయికారీ ఒప్పందం చేసుకుని పార్టీపై నిందలు వేస్తున్నారని అధికార పక్షం కౌంటర్ ఇస్తోంది.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో టిక్కెట్టు చేజారిన అధికార పార్టీ ఎమ్మెల్యేల స్వరం స్వపక్షంలో సెగ పుట్టిస్తోంది. సర్వేలు సామాజిక సమీకరణలు వైసీపీలో సమన్వయకర్తల మార్పుకు కారణం కాగా టిక్కెట్టు దక్కని ఎమ్మెల్యేల అసమ్మతి రాగం ఇప్పుడు ఆ పార్టీలో చర్చగా మారింది. రాయలసీమ జిల్లాల్లో వైసీపీకి పెద్ద దిక్కుగా ఉన్న మంత్రి పెద్దిరెడ్డిపైనే వ్యాఖ్యలు చేసేందుకు కారణం అయ్యింది. మొన్న ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు, నేడు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వంతు అయ్యింది. పూతలపట్టు సిట్టింగ్ ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబును మార్చిన వైసీపీ.. సత్యవేడు సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు స్థానచలనం కల్పించింది. ఎమ్మెల్యే ఆదిమూలంకు తిరుపతి ఎంపీగా పోటీ చేసేందుకు ఛాన్స్ ఇచ్చిన వైసీపీ.. తిరుపతి ఎంపీ గురుమూర్తిని సత్యవేడు సమన్వయకర్తను చేసింది. వైసీపీ హై-కమాండ్ తీసుకున్న నిర్ణయాన్ని ముందుగా స్వాగతించిన ఎమ్మెల్యే ఆదిమూలం.. ఆ తర్వాత అసంతృప్తి వ్యక్తం చేశారు.సత్యవేడు వైసీపీ కార్యకర్తల సమన్వయ సమావేశాన్ని రెండు రోజుల క్రితం తిరుపతిలో నిర్వహించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విమర్శలకు దిగడం కొత్త చర్చకు దారి తీసింది. తనకు టికెట్ దక్కకుండా మంత్రి పెద్దిరెడ్డి కుట్ర చేశారని ఆరోపించడం హాట్ టాపిక్ అయింది. పెద్దిరెడ్డి పెత్తనం ఏంటని ప్రశ్నించిన ఆదిమూలం తాను చేసిన తప్పేంటో చెప్పకుండా టికెట్ నిరాకరించడం, ఎమ్మెల్యేగా కొనసాగుతున్నా.. సత్యవేడులో తన ప్రమేయం లేకుండా పెద్దిరెడ్డి ఫ్యామిలీ వ్యవహరించడాన్ని ఎమ్మెల్యే ఆదిమూలం వ్యతిరేకించారు. ఎమ్మెల్యే ఆదిమూలం.. పెద్దిరెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేయగా ఆదిమూలంను ఎమ్మెల్యే చేసిందే మంత్రి పెద్దిరెడ్డి అని మంత్రి రోజా అన్నారు. రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు ఎంతో కష్టపడుతున్న పెద్దిరెడ్డిపై ఎమ్మెల్యే ఆదిమూలం

చేసిన ఆరోపణలు బాధ కలిగించాయన్నారు మంత్రి ఆర్కే రోజా. ఇలా తిరుపతి జిల్లా వైసీపీలో కాక రేపుతున్న సత్యవేడు సెగ కొనసాగుతుండగా.. సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ధిక్కార స్వరంపై అధిష్టానమే చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్ కొరుముట్ల శ్రీనివాసులు అంటున్నారు.సత్యవేడు ఎమ్మెల్యేగా ఉన్న ఆదిమూలంకు తిరుపతి ఎంపీ టికెట్ కేటాయిస్తే వైసీపీ అధిష్టానంపై నిందలు వేయడం తగదన్న ఎంపీ గురుమూర్తి.. ఇతర పార్టీల వైపు ఆదిమూలం చూస్తూ ఇలాంటి ఆరోపణలు చేయడం తగదన్నారు. మంత్రి పెద్దిరెడ్డి కుట్రతోనే సత్యవేడు టికెట్ దక్కలేదని ఎమ్మెల్యే ఆదిమూలం ఆరోపణలు చేయడాన్ని తప్పుపట్టారు. మంత్రి పెద్దిరెడ్డి ఫ్యామిలీపై ఆదిమూలం చేసిన వ్యక్తిగత విమర్శలను ఉపసంహరించుకోవాలని సత్యవేడు సమన్వయకర్తగా పనిచేస్తున్న ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేశారు. మరో పార్టీతో లోపాయికారీ ఒప్పందం చేసుకున్న ఎమ్మెల్యే ఆదిమూలం పార్టీపై విమర్శలు తగదన్నారు ఎంపీ గురుమూర్తి.

# టీడీపీ నేతలకు టచ్ లోకి పార్థసారథి..?



విజయవాడ, జనవరి 30,పెనమలూరు వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పార్థసారథి వచ్చే ఎన్నికల్లో ఎక్కడ నుంచి పోటీ చేస్తారనే దానిపై సస్పెన్స్ వీడింది. నూజివీడు టీడీపీ నేతలకు టచ్ లోకి వెళ్లారు. ఎలాగైన ఈ సారి మంత్రిగా ప్రమాణస్వీకారం చేయాలన్న లక్ష్యంతో ఉన్న సారథి... నియోజకవర్గం మారేందుకు రెడీ అయ్యారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పార్థసారథి... ఒకసారి బందరు పార్లమెంటు నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2004లో ఉయ్యూరు అసెంబ్లీ స్థానం నుంచి గెలిచి వైఎస్సార్ కేబినెట్ లో మంత్రి పదవి దక్కించుకున్నారు.2009లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయనకు మళ్లీ మంత్రి పదవి దక్కించుకున్నారు. రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ ప్రభుత్వాల్లో మంత్రిగా సేవలు అందించారు. 2014లో ఎంపీగా ఓడిపోయిన పార్థసారథి ఖాళీగానే ఉన్నారు. 2019లో మూడోసారి గెలిచిన ఆయనకు బీసీ కోటాతోపాటు సీనియర్ కాబట్టి మంత్రి పదవి దక్కుతుందని భావించి భంగపడ్డారు. తనకంటే జూనియర్ జోగి రమేశ్‌కు పార్టీ అధిష్టానం బీసీ కోటాలో మంత్రి పదవి ఇచ్చింది. దీంతో అసంతృప్తి చెందిన పార్థసారథి...చివరికి పార్టీ మారటానికి సిద్ధమయ్యారు. బీసీ సామాజిక బస్సు యాత్ర నుంచి సీఎం జగన్ పై విమర్శలు చేయటం ద్వారా... పార్టీని వీడుతున్నట్లు పార్థసారథి సంకేతాలు ఇచ్చారు. ఉమ్మడి కృష్ణా జిల్లా నుంచి వైసీపీ నుంచి బయటకు వెళ్తున్న తొలి సిట్టింగ్ ఎమ్మెల్యే ఆయనే. బీసీ ఎమ్మెల్యేగా ఉన్న పార్థసారథిని సాధ్యమైనంత వరకు పార్టీ నుంచి వెళ్లకుండా అధినాయకత్వం ప్రయత్నాలు చేసింది. అయినప్పటికీ పార్టీ నుంచి వెళ్ళటానికే సిద్ధమయ్యారు. ఆయన పార్టీ మారటానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ... ప్రధాన కారణం మాత్రం వైసీపీలో మంత్రి పదవి దక్కకపోవటమేనని తెలుస్తోంది. అధిష్టానం 2014లో ఎంపీగా వెళ్ళమంటే వెళ్ళానని, పార్టీ రాష్ట్ర కార్యాలయం కోసం బెజవాడలో తన స్థలాన్ని ఇచ్చానని పార్థసారథి అంటున్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడిగా పనిచేయటంతో బీసీల్లో తన సామాజిక వర్గం ఎక్కువ ప్రభావం చూపిందని అంటున్నారు. పార్టీ తనకు మంత్రి పదవి ఇవ్వకపోవటాన్ని పార్థసారథి జీర్ణించుకోలేక పోయారని సన్నిహితులు చెబుతారు.పార్థసారథి వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరాలనే నిర్ణయం వెనుక కూడా మంత్రి పదవే కీలక పాత్ర పోషిస్తోందనేది పొలిటికల్ సర్కిల్స్ లో జరుగుతున్న చర్చ. తనతోపాటు పలువురు వైసీపీ ఎమ్మెల్యేలు కూడా టీడీపీలో చేరతారని... తన సామాజిక వర్గం బలంగా ఉన్న చోట వైసీపీ అభ్యర్థుల ఓటమికి పనిచేస్తానని పార్థసారథి టీడీపీకి హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే తనకు టీడీపీ అధికారంలోకి వస్తే మంత్రి పదవి ఇవ్వాలని సారధి కోరినట్టు ప్రచారం జరుగుతోంది. పెనమలూరు టికెట్ ఆశించిన పార్థసారథికి... అక్కడ నుంచి పోటీ చేస్తే మంత్రి పదవి ఇవ్వలేమని టీడీపీ చెప్పినట్టు సమాచారం.కృష్ణా జిల్లా పరిధిలో బీసీ కోటాలో మంత్రి పదవి ఖాళీ లేదని, నూజివీడు నుంచి పోటీ చేసి గెలిస్తే ఏలూరు జిల్లా కేటగిరీలో బీసీ కోటాలో మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. దీంతో పెనమలూరు కావాలని పట్టుబట్టిన పార్థసారథి మెల్లగా నూజివీడు వైపు షిఫ్ట్ అవుతున్నారు. నూజివీడు టీడీపీ నేతలకు ఫోన్లు చేసి... తనకు సహకరించాలని కోరుతున్నట్లు తెలుస్తోంది. ఈసారి మంత్రి పదవి మాత్రం మిస్ అవకూడదనే టార్గెట్‌తో ఉన్నట్లు సమాచారం. మరోవైపు ప్రస్తుత టీడీపీ ఇన్ చార్జ్ ముద్రబోయిన వెంకటేశ్వరరావు... పార్థసారథి టీడీపీ చేరితే ఏంటన్న దానిపై తన అనుచరులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

# ఐదో జాబితాపై గుబులు....

నెల్లూరు, జనవరి 30, రానున్న ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్న అధికార వైసీపీ ఐదో విడత అభ్యర్థులు ప్రకటనపై కసరత్తు చేస్తోంది. ఇప్పటి వరకు నాలుగు విడతల్లో వైసీపీ పలు పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. ఈ స్థానాల్లోనూ మార్పులు, చేర్పులు ఉండే అవకాశముందని సూచాయగా చెప్పింది. ఇక, మిగిలిన స్థానాలకు ఐదో విడతలోనే అభ్యర్థులను ప్రకటించేందుకు వైసీపీ అధిష్టానం సిద్ధమవుతోంది. ఈ క్రమంలో పలు అంశాలను పరిగణలోకి తీసుకుని లెక్కలు వేసుకుంటోంది. ఇందుకోసం సామాజిక సమీకరణలు, సర్వే లెక్కలు వంటి అంశాలను కూలంకుషంగా పరిశీలిస్తోంది. అన్నీ సవ్యంగా సాగితే రెండు, మూడు రోజుల్లోనే ఐదో విడత అభ్యర్థులు ప్రకటన ఉంటుందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఐదో విడత అభ్యర్థులు ప్రకటన కోసం ఆశావహ అభ్యర్థులతోపాటు కేడర్ కూడా ఆశగా ఎదురు చూస్తోంది. వైసీపీ ఇప్పటి వరకు 10 పార్లమెంట్, 58 అసెంబ్లీ స్థానాలకు నాలుగు విడతల్లో అభ్యర్థులను ఖరారు చేసింది. ఈ స్థానాల్లో చాలా చోట్ల కొత్త వారికి అవకాశాలు కల్పించిన వైసీపీ అనేక మందికి సీట్లు ఇచ్చేందుకు నిరాకరించింది. కొంత మందికి స్థానాలను మార్చింది. మరి కొందరికి పెండింగ్‌లో పెట్టింది. ఇంకొందరిని ఎంపీ అభ్యర్థులుగా బరిలో నిలుపుతోంది. ఈ నేపథ్యంలో వైసీపీ ఐదో విడత జాబితా విడుదలకు సన్నద్ధమవుతోంది. రాష్ట్రంలోని అనేక నియోజకవర్గాల్లో ఈసారి భారీగా మార్పులు ఉండే అవకాశం కనిపిస్తోంది. మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా చేస్తున్న కొందరిని ఎంపీలుగా బరిలోకి దింపేందుకు జగన్ సిద్ధమవుతున్నారు.

## పైరేట్స్..తాట తీస్తున్న ఇండియన్ నేవీ

విశాఖపట్టణం, జనవరి 30,అరేబియా మహా సముద్రంలో సముద్రపు దొంగలు మరోసారి రెచ్చిపోయారు. ఇటీవలనే విఫలయత్నం చేసిన సముద్రపు దొంగలు తాజాగా మరోసారి రెచ్చిపోయారు. తాజాగా ఇరాన్‌కు చెందిన 'ఎంవీ ఇమాన్' అనే నౌకను హై జాక్ చేశారు సోమాలియా సముద్రపు దొంగలు. అయితే ఆ సమాచారం అందుకున్న ఈ ఫిషింగ్ నౌకను సాహసోపేతంగా వ్యవహరించి కాపాడింది భారత నౌకాదళానికి చెందిన యుద్ధనౌక ఐఎన్ఎస్ సుమిత్ర.హైజాక్ విషయాన్ని బాధిత నౌక ఎంవీ ఇమాన్ క్రూ బాహ్య ప్రపంచానికి తెలియచేసిన వెంటనే తీర ప్రాంత గస్తీ విధుల్లో ఉన్న భారత రక్షణశాఖ వెంటనే స్పందించింది. నౌకలోని మొత్తం 17 మంది మత్స్యకారులను కాపాడింది. అరేబియా సముద్రంలో కొచ్చికి పశ్చిమాన 700 నాటికల్ మైళ్ల దూరంలో సోమాలియా సముద్రపు దొంగలు ఈ హైజాక్ కు పాల్పడ్డారు. సముద్రపు దొంగలు ఎంవీ ఇమాన్ నౌకను హైజాక్ చేసిన వెంటనే దాని నుంచి భారత యుద్ధనౌక ఐఎన్ఎస్ సుమిత్రకు ఎస్ఓఎస్ ? సేవ్ ఔర్ షిప్ అంటూ ఒక మెసేజ్ ఒక వచ్చింది. ఈ మెసేజ్ తో అలర్ట్ అయిన భారత యుద్ధనౌక ఐ ఎన్ ఎస్ సుమిత్ర వెంటనే బాధిత నౌక ను లోకేట్ చేసింది. తాను ఉన్న ప్రాంతానికి 100 నాటికల్ మైళ్ల దూరంలో ఉన్నట్టు గుర్తించింది. ఘటనా స్థలం దిశగా వేగంగా వెళ్లి రెస్క్యూ ఆపరేషన్ ప్రారంభించింది.తీర ప్రాంతం తో సాయుధ నావికా దళాలు వెంటనే బాధిత నౌక ను చుట్టి ముట్టాయి. వెంటనే సముద్రపు దొంగలను హెచ్చరికలను జారీ చేసింది. వెంటనే ఎం వీ ఇమాన్ నౌక లోకి భారత నౌకా దళం ప్రవేశించింది. భారత నౌకాదళ ప్రకోపాన్ని గుర్తించిన సముద్రపు దొంగలు ఫలాయనం చిత్తగించే మార్గాలు ప్రారంభించారు. కాసేపటికి ఇక భారత సైన్యాన్ని తట్టుకోలేమని భావించి వెనక్కు పారిపోవడానికి సిద్దం అయ్యారు. అలా సముద్రపు దొంగలను తరిమికొట్టి ఇరాన్ ఫిషింగ్ నౌకను రక్షించింది ఐ ఎన్ ఎస్ సుమిత్ర.ప్రత్యేకించి అరేబియా సముద్రంలో దొంగల బెడద ఎక్కువైపోయింది. నెల క్రితం గల్ఫ్ ఆఫ్ ఎడెన్ సముద్ర జలాల్లో బ్రిటన్‌కు చెందిన యుద్ధనౌకపై యెమన్ హౌతీ మిలిటెంట్లు డ్రోన్ తో దాడి చేశారు. దాని నుంచి ఎస్ఓఎస్ మెసేజ్ అందుకున్న భారత యుద్ధ నౌక ఐఎన్ఎస్ స్థలానికి వెళ్లి బ్రిటన్ నౌకకు అంటుకున్న మంటలను ఆర్పేసి రక్షించిన వైనం ప్రపంచ దేశాల ప్రశంసలు పొందింది. ఆ ఘటన మరువక ముందే తాజా ఘటన లో మరోసారి భారత నౌకా దళం తన పౌరుషాన్ని చూపడం ప్రశంసనీయమైంది.

## మన భారతదేశ జాతీయ పక్షిగా నెమలి

**మయూరాన్ని ఎంపిక చేసి నేటికి 61 ఏళ్లు**

నెమలి చాలా అందమైన పక్షి, నెమలికి చాలా పొడవైన అతి అందమైన రంగురంగుల తోక ఉంటుంది. తన తోకను పూర్తిగా విసనకర్ర మాదిరిగా తెరిచి, నాట్యం చేస్తుంటే నెమలి ఎంతో రాజసంగా కనిపిస్తుంది. జాతీయ పక్షి హోదాకు తగినట్లుగానే కనిపిస్తుంది. 4 అడుగుల పొడవు ఉండే ఈ తోకలో ఆకుపచ్చని ఈకలు వాటి మధ్యలో నీలపు రంగు కళ్ళు, కళ్ళ చుట్టు రాగి మరియు గోధుమ రంగు మిశ్రపు అంచులు ఉంటాయి. నెమలి శరీరం ఆకుపచ్చ, నీలం రంగుల మిశ్రమం లో ఉంటుంది. దీని తల మీద కిరీటం లాంటి పించం (కుచ్చు) ఉంటుంది. పొడవాటి తోక మాత్రం మగపక్షికీ ఉండడం మరో విశేషం. ఆడ నెమలి గోధుమ రంగులో ఉండి నీలం, ఆకుపచ్చ మచ్చలు హృదయ భాగంలో కలిగి ఉంటుంది. విశ్వంలోని అందాన్నంతా తనలో దాచుకున్న నెమలిని భారతప్రభుత్వం జాతీయ పక్షిగా ప్రకటించింది. 1963లో జనవరి 31న ఈ ప్రకటన జరిగింది. అంటే నేటికి సరిగ్గా 61ఏళ్లు పూర్తౌందన్న మాట.. ఈ సందర్భంగా ఆ మయూరం గురించి కొన్ని విషయాలు తెలుసుకోండి.రానురాను తగ్గుతూ వస్తున్న నెమళ్ల సంఖ్య. 2011తో పోలిస్తే ప్రస్తుతం చాలా తక్కువ సంఖ్యలో జీవిస్తున్న నెమళ్లు. వేటగాళ్ల దెబ్బకు నెలకు దాదాపు 10 నుంచి 20 నెమళ్లు ప్రాణాలు విడుస్తున్నాయి.నెమళు సాధారణంగా అటవీప్రాంతంలో 20సంవత్సరాలు బతుకుతాయి. వీటిన ప్రత్యేక శ్రద్ధతో పెంచితే.. 40 నుంచి 50 సంవత్సరాలు ఢోకా లేకుండా చక్కగా జీవనకాలాన్ని పెంచొచ్చు.కొన్ని నెమళ్లు తెలుపు రంగులోనూ ఉంటాయి. వీటినే శ్వేత మయూరాలంటారు.ఆహారంగా ధాన్యపు గింజలు, పండ్లు, క్రిమికీటకాలు, చిన్నపాములు, పురుగులను తీసుకునే నెమళు.ఆడ నెమళ్లు 96 సెంటీమీటర్ల దాకా పొడవు, 4 కిలోల బరువు ఉంటాయి.మగ నెమళ్లు 2. 12 మీటర్ల పొడవు, 5 కిలోలకు పైగా బరువుంటాయి.ఆడనెమళ్లు రెండేళ్ల నుంచి రోజుకొక గుడ్డు 10రోజుల పాటు పెడతాయి.గుడ్లని పొదగడానికి 30 రోజుల సమయం తీసుకుంటాయి.వేసవిలో మాత్రం నెమలికి ఈకలు రాలిపోవడమే కాకుండా గుడ్లను పొదిగే అవకాశం కూడా ఉండదు.

## జాతిపిత కు ఘన నివాళి....



విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- జనవరి 30 మహాత్మా గాంధీ "వర్ధంతి" సందర్భంగా డోన్ పట్టణంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మరియు రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ టిడిపి నాయకులతో కలిసి మహాత్మా గాంధీ చిత్ర పటాన్నికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు, డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు, గండికోట రామసుబ్బయ్య అధ్యక్షతన నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతిని అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్న సందర్భంగా దేశం కోసం మహోన్నత త్యాగాలు చేసిన దేశభక్తులను స్మరించుకుందామని, బ్రిటీష్ వారిని పారద్రోలేందుకు నాడు జాతిపిత అనుసరించిన బాటలోనే నేడు పోరాటం చేసి రాష్ట్రంలో విధ్వంస పాలనకు ముగింపు పలకాలి. మంచికి మద్దతు పలుకుతూ రామరాజ్య స్థాపనకు మన వంతు కృషి చేయడమే జాతిపితకు మనమిచ్చే అసలైన, ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్తా మల్లిఖార్జున, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, నంద్యాల జిల్లా టిడిపి బీసీ సెల్ నాయకులు జయ్యన్న, నంద్యాల జిల్లా టిడిపి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రాముడు, డోన్ నియోజకవర్గ టిడిపి తెలుగుయువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్, యాపదిన్నే సర్పంచ్ రామిరెడ్డి, డోన్ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు, డోన్ పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళు లర్పించిన ఆర్యవైశ్య సంఘం సభ్యులు....



విభారె న్యూస్ జనవరి 30 ఎమ్మిగనూరు. మంగళవారం మహాత్మ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పిస్తూ నివాళులర్పిస్తూ ఆర్యవైశ్య సంఘ కార్యవర్గ సభ్యులందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగినది.

## నేడు మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం..

విభారెన్యూస్జనవరి30ఎమ్మిగనూరు. నేటి ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ హాలు నందు సాధారణ సమావేశం నిర్వహించబడునని సమావేశమునకు సభ్యులందరూ హాజరుకావలెనని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ రఘు కోరారు..

## స్వాతంత్రోద్యమ పోరాటంలో దైవ శాలిగా నిలిచిన గాంధీజీ

### రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 30- స్వాతంత్రోద్యమ పోరాటంలో దైవ శాలిగా నిలిచిన గాంధీజీ అని మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి పేర్కొన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం నంద్యాల మున్సిపల్ కార్యాలయం లో మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. మెప్మా సీ ఎం ఎం. విజయ భాస్కర్ రెడ్డి. టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహ మూర్తి. ఆర్ ఓ వెంకట కృష్ణ. డీఈలు మదు కుమార్. శ్రీనివాస్ రెడ్డి. ఎఇ హిమబిందు. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.



# లౌకికతత్వం, ప్రజాసామ్య పరిరక్షణే గాంధీజీకి నిజమైన నివాళి....

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- జనవరి 30 డోన్ పట్టణం, పాతపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షతన గాంధీ 76వ వర్ధంతి సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మయ్య మాట్లాడుతూ మహాత్మా గాంధీ తాను సనాతన హిందువునని, నిత్యం భగవత్ గీత పారాయణం చేస్తానని, దాన్ననుసరించే జీవితాన్ని మలచుకున్నానని ప్రకటించుకున్న జాతిపితను 1948 జనవరి 30న కాల్చి చంపారు. భారతదేశ, ప్రజల నిర్దిష్ట పరిస్థితులను లోతుగా అధ్యయనం చేసి, ఆకళింపు చేసుకున్న స్వాతంత్ర్య ఉద్యమ నేతల్లో మహాత్ముడు అగ్రగణ్యుడు. గాంధీ ఆర్థిక, సనాతన భావాల పట్ల విభిన్న దృక్కోణాలు చరిత్రకారుల్లో ఉన్నప్పటికీ భారతీయులందర్నీ ఏకం చేశారు. తొలినాటి జాతీయోద్యమంలో సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా విజ్ఞప్తులు, రాయబారాల ద్వారా రాయితీలు పొందాలని ఉద్యమిస్తుంటే గ్రామీణ, పట్టణ దిగువ తరగతులను కూడా స్వాతంత్ర్య పోరాటంలోకి నడిపిన నాయకుడాయన. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశమిదని గాంధీజీ నమ్మాడు. వివిధ మతాలున్న మన దేశం వైవిధ్యాన్ని పరిరక్షించుకొంటూనే ప్రజలందర్నీ భాగస్వాముల్ని చేయాలన్నాడు. మతం పూర్తిగా వ్యక్తిగతమైనదని



రాజకీయాల్లో, ప్రభుత్వ విధానాల్లో దానికి పాత్ర ఉండరాదని ప్రవచించడమే కాదు, ఆచరించాడు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన 1947 ఆగస్టు 14 రాత్రి గాంధీజీ స్వాతంత్ర్య సంబరాల్లో పాల్గొనలేదు. ఆ రోజు రాత్రి మత కలహాలను ఆపడానికి ప్రయత్నించాడు. అంతకు ముందు దేశ విభజన సందర్భంగా ప్రస్తుత బంగ్లాదేశ్‌లో ఉన్న నౌఖాలిలో హిందూ-ముస్లిం మతోన్మాద అగ్నికీలల్ని నివారించడానికి సత్యాగ్రహం చేపట్టాడు. 1948 జనవరి 12న బిర్లా గృహంలో చేసిన చివరి నిరాహార దీక్ష కూడా మత సామరస్యాన్ని కోరుతూ చేపట్టినదే. మత సామరస్యం పట్ల, లౌకికవాదం పట్ల ఆయన అచంచల విశ్వాసాన్ని తెలియజేస్తుంది. మత విద్వేషాల్ని రెచ్చగొట్టడం, జాతులు, భాషలు, సంస్కృతుల మధ్య వైషమ్యాల్ని రెచ్చగొట్టడం చూస్తున్నాం. దీన్ని తీవ్రంగా ప్రతిఘటించాలని గాంధీజీ ఉద్బోధించాడు. దేశ స్వాతంత్ర్యానికి పునాది హిందూ ముస్లిం ఐక్యతని గాంధీజీ చాటాడు. నేడదే శిరోధార్యం. గాంధీజీ సామ్రాజ్యవాద వ్యతిరేకి. దక్షిణాఫ్రికాలో ఉండగా జాతి వివక్షతకు వ్యతిరేకంగా సత్యాగ్రహం ప్రారంభించాడు. స్వాతంత్ర్యోద్యమంలో ప్రజలు జాతీయ స్వావలంబన, ఆర్థిక స్వయం ప్రతిపత్తి కావాలన్నారు. దేశంలో అణగారిన బడుగు, బలహీన వర్గాలు, స్త్రీల విముక్తి కోసం గాంధీజీ పోరాటం చేశాడు. నాగరికతకు, ఊరికి దూరంగా నెట్టబడిన దళితులు, బలహీన వర్గాలను, హరిజనులను జన జీవన స్రవంతిలోకి తీసుకు రావడానికి సమాజం అంగీకరించేలా హరిజనోద్ధరణ, సహపంక్తి భోజనాలు పెద్ద ఎత్తున జరిపేలా సంస్కరణోద్యమం నడిపాడు. స్త్రీలకు స్వాతంత్ర్యం ఉండాలని, స్వాతంత్ర్యోద్యమంలో వారూ భాగస్వాములు కావాలని సబర్మతి ఆశ్రమ ద్వారాలను వారికోసం తెరిచాడు. అంతేకాక, దేశ భవితలో వారూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించిన సంస్కరణవాది గాంధీజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్ సుబ్బారెడ్డి, వెంకటరమణ, వెంకట లక్ష్మీ, రాధ, రవిశేఖర్, అనంత శ్రీనివాసులు, అల్లిపీరా, రఘునాథ్, ఎస్తేరమ్మ, లక్ష్మీకాంతరెడ్డి, భూకాంతరెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధుసూదన్ రెడ్డి, విజయకుమార్, సుభాన్, శ్రీనివాసులు, జయసుబ్బరాయుడు, శివన్న, బాబు, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాష్ రెడ్డి, భారతి, లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను, మునిరాజు, ప్రసాద్ రావు, మహేష్, అల్లిపీరా, తదితరులు పాల్గొన్నారు.

# " మానవత్వానికి మారుపేరు -మనసున్న మారాజు మల్లెల"

విభారె న్యూస్ జనవరి 30 ఎమ్మిగనూరు. ఎమ్మిగనూరు మండలం కలుగోట్ల గ్రామానికి చెందిన మారెప్ప ఇందిరమ్మ దంపతులకు ఏకైక పుత్రిక అయిన రోజా. ఈమె వయసు 28. ఈమెకు ముగ్గురు కుమారులు కలరు. అయితే గత ఆరు నెలల క్రితం మూడవ కుమారునికి జన్మనివ్వడం జరిగింది. అయితే గత కొంతకాలంగా ఈమె గొంతు క్యాన్సర్ తో చాలా బాధపడుతూ తన చిన్న కుమారుడికి మూడు నెలల వయసు ఉన్నప్పుడు ఈమె మరణించడం జరిగింది. అయితే ఆ మూడు నెలల కుమారుడు తల్లి సంరక్షణకు దూరమై తాత అవులైనటువంటి మారెప్ప ఇందిరమ్మల దగ్గరే మూడు నెలల నుండి ఉండడం జరుగుతుంది. ఈ మూడు నెలల బాలుడు పౌష్టికంగా ఎదుగుదలకు తల్లిపాలు దూరమై చాలా ఇబ్బంది పడేవారు. అయితే ఈ విషయాన్ని గ్రామ ప్రజల ద్వారా మనసున్న మహారాజు మల్లెల గ్రూప్స్ అధినేత డా. మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు తెలుసుకొని, ఆ కలుగొట్ల గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాన్ని దర్శించి, ఆ కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చి, ఆ చిన్న బాలుడు యొక్క ఎదుగుదలకు



పౌష్టికాహారానికి సంబంధించిన సహాయ సహకారాన్ని అందించి, భవిష్యత్తులో ఆ పిల్లవాడికి ఏ అవసరత వచ్చినా ఎల్లవేళలా నా సహాయ సహకారాలు ఉంటాయని ఆ కుటుంబ సభ్యులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల, తిమ్మప్ప, సతీష్ మల్లెల గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు..

# అహింసావాది జాతిపిత మహాత్మా గాంధీ..

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు...కే బాబురావు..

విభారె న్యూస్ జనవరి 30 కర్నూలు (జిల్లా ప్రతినిధి).. అహింసావాది మన జాతిపిత మహాత్మా గాంధీని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కే బాబురావు అభిప్రాయపడ్డారు. సమాజంలో నేడు చిన్న చిన్న వివాదాలు పంతాలకు పట్టింపులకు పోయి దాడులు ప్రతి దాడులు హత్యలు ప్రతీకార హత్యలు జరుగుతున్న ఈ కాలంలో ఒక్క అహింసా మార్గం ద్వారానే భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిపెట్టిన మహోన్నత వ్యక్తి మహనీయుడు మన జాతిపిత మహాత్మా గాంధీని ప్రతి ఒక్కరూ జాతిపిత మహాత్మా గాంధీ అడుగుజాడలలో నడవాలని బాబురావు అభిప్రాయ పడ్డారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ 76 వ వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ మహాత్మా గాంధీ అహింసావాది అని శాంతి, సహనం, ఓర్పు గలవారని బ్రిటీష్ పాలకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా సహనంతో భరించి చివరకు మనకు స్వాతంత్ర్యం సంపాదించి పెట్టారని అలాంటి మహనీయుల త్యాగా లను భారతజాతి ఎన్నటికీ మరువలేరని బాబురావు అభిప్రాయ పడ్డారు. ముందుగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద గల గాంధీ పార్కు నందలి మహాత్మా గాంధీ విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించినఅనంతరం పార్టీ కార్యాలయం నందు జాతిపిత మహాత్మా గాంధీ గారి చిత్ర పటమునకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశం జరుగినది. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉండవెల్లి



వెంకటన్న పిసిసి ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, డిసిసి ఉపాధ్యక్షులు బి బతుకన్న, డిసిసి ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ గుప్త, ఎన్ చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎస్ ప్రమీల, సిటీ మైనార్టీ సెల్ చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, డిసిసి కార్యదర్శులు యజాస్ అహ్మద్, కార్తీక్, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు కొత్తపేట మున్న, జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కాద్రి పాషా, కాంగ్రెస్ నాయకులు అభి నాయుడు, ఐఎన్టియుసి ప్రతాప్, మహిళా కాంగ్రెస్ కె.వి లక్ష్మి, లలిత, కరుణమ్మ, పుష్పలీల, రాజేశ్వరి మొదలగువారు పాల్గొన్నారు.



# నేడు "జగనన్న ఆరోగ్య సురక్ష"

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి జనవరి 30- నంద్యాల పట్టణం లో జ్ఞానపురం సచివాలయం మరియు దేవనగర్ 2 సచివాలయం వాసులకు బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష 2-హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకి రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య నిపుణులు పాల్గొని వైద్య సేవలందిస్తారని జ్ఞానపురం సచివాలయ పరిధిలోని ప్రజలకు మిషన్ కాంపోడ్ యందు క్యాంపు ఏర్పాటు చేశామని అలాగే దేవనగర్ ప్రజలకు దేవనగర్ లో అర్బన్ హెల్త్ సెంటర్ యందు క్యాంపు ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అంకిరెడ్డి కోరారు.

## వాలీబాల్ పోటీ విజయతలకు బహుమతుల ప్రదానం



విభారె న్యూస్ జనవరి 30 ఎమ్మిగనూరు..ఎమ్మిగనూరు శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి, నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ఆర్ అంతర్ రాష్ట్ర పురుషులు వాలీబాల్ పోటీలను నిర్వహించారు. మంగళవారం ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజ్ మైదానంలో వైయస్ఆర్ అంతర్ రాష్ట్ర వాలీబాల్ పోటీలకు ముఖ్య అతిథిగా నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి మంగళవారం ఫైనల్ పోటీలో గెలిచిన వారికి1)మొదటి బహుమతి గట్టు స్పైకర్స్ టీం వారికి రూ 40,116/-2)రెండవ బహుమతి చెట్నిపల్లె టీం వారికి రూ 30,116/-3)మూడవ బహుమతి కర్నూలు స్టేడియం వారికి రూ. 20,116/-4)నాల్గవ బహుమతి రాయచూర్ వారికి రూ. 10,116/-బహుమతులను నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారి, వాలీబాల్ ఆర్గనైజర్ లు, పట్టణ అధ్యక్షులు, జిల్లా వక్ఫ్ బోర్డు ఉపాధ్యాక్షులు, కౌన్సిలర్లు, ఇన్ చార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీకి ఘన నివాళి....

విభారే న్యూస్ డోన్ మా ప్రతినిధి :- జనవరి 3020వ శతాబ్దంలో అత్యధికంగా ప్రభావితం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ 76వ వర్ధంతి వర్ధంతి సందర్భంగా డోన్ పట్టణంలోని ముక్తేశ్వర ఆలయంలో బిజెపి ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా దేశంపై చెరగని ముద్ర వేసిన గాంధీజీ 1948 జనవరి 30న హత్యకు గురయ్యారు. బాపూజీ చూపిన సత్యం అహింస మార్గాలు భావితరాలకు బాటలుగా నిలిచాయి గాంధీ సిద్ధాంతాలు ఆశయాలు అందరికీ స్ఫూర్తిదాయకం మహాత్ముడి పోరాటం యావత్ ప్రపంచమంతటికీ ఆదర్శమే సామాన్య కుటుంబంలో జన్మించి మహోన్నత వ్యక్తిగా ఎదిగారు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాడు భారతజాతికి జాతిపిత అయ్యాడు అన్నారు. ఈ కార్యక్రమంలో కె. రాఘవేంద్ర ఆచారి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఓబీసీ మోర్చా జిల్లా ప్రోగ్రాం సెల్ కన్వీనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కేసీ మద్దిలేటి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భరణి రమేష్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు, వడ్డే మహారాజ్ జిల్లా కార్యదర్శి, టైలర్ నాగార్జున ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి, అ ం బో లు నాగరాజు సెల్ జిల్లా కన్వీనర్, విశ్వనాథ ఆచారి, మోహన్‌రాంకొండ క ు వ ా ం త దిత రు లు పాల్గొన్నారు



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL-518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190